## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పదికొండు మందికి జైలు శిక్ష

**మరో ఇరవై ఎనిమిది మందికి జరిమానాలు**

కాజీపేట, అక్టోబర్ 4 : కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి ద్విచక్ర వాహనాలు నడిపినందుకు న్యాయమూర్తి పదకొండు మందికి రెండు రోజుల జైలు శిక్ష, మరో ఇరవై ఎనిమిది మందికి జరిమానాలు విధించిన సంఘటన బుధవారం జరిగింది. కాజీపేట ట్రాఫిక్ సీఐ కే సుజాత తెలిపిన ప్రకారం.. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాను సారం కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్య ప్రాంతాల్లో సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడిపిన ముప్పై తొమ్మిది మందిని పట్టుకున్నామన్నారు. తనిఖీలలో పట్టుబడిన వీరిని కోర్టు కాని స్టేబుల్ కుమార్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కే విద్యాసాగర్‌రావు ముందు హాజరు పరిచినట్లు చెప్పారు. వీరిలో కిన్నెర రాజేశ్, ఒంటెల మల్లికార్జునస్వామి, కందికొండ రాజు, గుగులోత్ రాజు, తుకారాం సాహెబ్, బండారి మనోజ్, గుంటక వెంకట్రావు, కటకం రాజేంద్రప్ర సాద్, నెలకంటి సాయి చరణ్, గుగులోత్ రాజు, గండ్ర వెంకట్రావులకు న్యాయమూర్తి రెండు రోజుల జైలు శిక్ష, మరో ఇరవై ఎనిమిది మందికి 49,800/రూ.ల జరిమానాలు విధించారని చెప్పారు. జరిమానాలు విధించిన ఇరవై ఎనిమిది మంది జరిమానాలు చెల్లించి విడుదల కాగా, రెండు రోజుల జైలు శిక్ష విధించిన పదకొండు మందిని మహబూబాబాద్ సబ్ జైలుకు తరలించామని వివరించారు.

**26మందికి జరిమానా..**

సుబేదారి, అక్టోబర్ 4 : హనుమకొండ ట్రాఫిక్ పోలీసు స్టేసన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 26మందికి రూ.36వేల900 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జీ సీతారెడ్డి తెలిపారు. ఈ 26మందిలో ఇద్దరు మహిపాల్, ఖాజాపాషాకు రెండు రోజుల జైలు విధించినట్లు ఆయన తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఎనిమిది మందికి ట్రాఫిక్ పోలీసులు రూ.6వేల800లు జరిమానా విధించారు.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**SHUTTERS FOR RENT**
★నిర్మల మాల్ నందు 12, 13 నెంబర్లు కలిగిన రెండు షటర్లు పొడుగు–20, వెడల్పు–24 గా ఉన్నవి. కిరాయికి ఇవ్వబడును. సంప్రదించండి K.Naveen, 6304966225, 9912819164.
NTW-315335

**CHANGE OF NAME**
I, the under signed SIRASANI VASANTHA KUMARI W/o BERI VIREEN (New Name) previously called BERI VASANTHA KUMARI W/o BERI VIREEN (Old Name) and Residing at H.No. 9-3-1, Girmajipet, Warangal. T.S., India and Solemnly Declare.

**PLOT FOR SALE**
★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 1 గుంట భూమి 2 లక్షలు మాత్రమే (121 గజాలు). యాదాద్రి దగ్గర... ఆలేరు వద్ద. అతి తక్కువ ప్లాట్లు కలవు. Cont: 8008091512. స్పాట్ రిజిస్ట్రేషన్.
NT-317956

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380

**సెప్టిక్ ట్యాంక్ క్లీనర్**
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# కేసీఆరే మూడోసారి సీఎం

- గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే
- బీఆర్ఎస్ పాలనతో తండాలకు మహర్దశ
- రెసిడెన్షియల్ స్కూళ్లలో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య
- హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీశ్‌కుమార్‌ను మరోసారి గెలిపించాలి
- రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్
- ప్రతి తండాకు మౌలిక సదుపాయాలు : ఎమ్మెల్యే సతీశ్‌కుమార్



జిల్లెలగడ్డలో గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేస్తున్న మంత్రి సత్యవతిరాథోడ్

హుస్నాబాద్, అక్టోబర్ 4: ఆరున్నర దశాబ్దాల కాంగ్రెస్, టీడీపీ పాలనలో గిరిజన తండాలను, గిరిజనుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని, తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ నేతృత్వంలో గిరిజనులు ఆత్మగౌరవంతో బతుకుతున్నారని రాష్ట్ర గిరిజన, కేసీఆర్ మూడో సారి సీఎం కావడం ఖాయమని స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని గిరిజన బాలికల రెసిడెన్షియల్ స్కూల్, మండలంలోని జిల్లెలగడ్డ గిరిజన బాలుర రెసిడెన్షియల్ స్కూళ్లకు బుధవారం ప్రారంభోత్సవం, రూ.5కోట్లతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన తండాల్లో రోడ్ల నిర్మాణానికి సీఎం కేసీఆర్ కోట్లాది రూపాయలు కేటాయించారని, 500జనాభా కలిగిన ప్రతి గిరిజన తండాను గ్రామ పంచాయతీలుగా మార్చి సొంతంగా పరిపాలన చేసుకునే అవకాశాన్ని కల్పించారని చెప్పారు. తెలంగాణ రాకముందు ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల పాఠశాలలు కేవలం 263 మాత్రమే ఉండేవని, ఇందులో కేవలం 90వేల మంది విద్యార్థులు మాత్రమే చదివేవారన్నారు. తెలంగాణ వచ్చాక 1,008గురుకుల పాఠశాలను స్థాపించినట్లు చెప్పారు. వీటిలో 7లక్షల మంది విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసిస్తున్నట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ వచ్చాకే సేవాలాల్ మహరాజ్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నారని, హుస్నాబాద్‌లో త్వరలోనే సేవాలాల్ దేవాలయం నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. ఎన్నికలప్పుడే తండాలకు వచ్చి మాయమాటలు చెప్పే కాంగ్రెస్, బీజేపీ వాళ్లను నమ్మొద్దని సూచించారు. మూడోసారి కేసీఆర్‌ను సీఎం, వొడితెల సతీశ్‌కుమార్‌ను హుస్నాబాద్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించడంలో గిరిజనులు భాగస్వాములు కావాలన్నారు.

**గిరిజన తండాల్లో రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : ఎమ్మెల్యే సతీశ్‌కుమార్**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని గిరిజన తండాల్లో రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ తెలిపారు. నియోజకవర్గంలోని 54తండాల్లో పలు తండాలకు రూ.51కోట్లతో తారు రోడ్ల నిర్మాణం చేశామన్నారు. ఇంకా కొన్ని తండాలకు త్వరలోనే రోడ్లు వేయిస్తామని చెప్పారు. నియోజకవర్గంలోని 15తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే చెందుతుందన్నారు. దీంతో గిరిజనులే తమ తండాలను పాలించుకునే అవకాశం దక్కిందన్నారు. నియోజకవర్గ కేంద్రమైన హుస్నాబాద్‌లో రూ.3కోట్లతో బంజారా భవన్ నిర్మాణం కూడా పూర్తి కాబోతున్నట్లు వివరించారు. హుస్నాబాద్‌లో బాలుర, బాలికల గిరిజన రెసిడెన్షియల్ స్కూళ్లు, రెండు కస్తూర్బా పాఠశాలలు, మరో రెండు గిరిజన ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో ఒక్కో విద్యార్థికి ఏటా రూ.1.25లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదని గుర్తుచేశారు. అక్కన్నపేట మండలానికి మంజూరైన గిరిజన బాలికల రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి త్వరలోనే 7ఎకరాల స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంచే విధంగా కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించాల్సిన అవసరం ఉందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మూడోసారి గులాబీ జెండా రెపరెపలాడేలా బంజారా ఆడబిడ్డలు, యువత, నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**బతుకమ్మ చీరెల పంపిణీ..**

హుస్నాబాద్‌లోని సిద్దార్థ హైస్కూల్ ఆవరణలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ చీరెల పంపిణీని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌తో కలిసి మంత్రి సత్యవతి ప్రారంభించారు. పలువురు మహిళలకు స్వయంగా చీరెలు అందజేశారు. ఆడబిడ్డలకు తండ్రిగా, అన్నగా సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్నారని చెప్పారు. బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించిన ఘనత కూడా ఆయనదేనన్నారు. తెలంగాణ ఉద్యమంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని గుర్తించిన సీఎం కేసీఆర్ తెలంగాణ వచ్చాక మహిళలకు సముచితస్థానం కల్పిస్తున్నారని, అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. కార్యక్రమాల్లో హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్, సిద్దిపేట జడ్పీ వైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరెల పంపిణీ ప్రారంభం

- వరంగల్ జిల్లాకు 3,43,827 చీరెల కేటాయింపు
- రేషన్ షాపులకు చేరవేత.. 14వ తేదీలోగా పంపిణీ పూర్తికి ప్రణాళిక

వరంగల్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో మహిళలకు బతుకమ్మ కానుక పంపిణీ ప్రారంభమైంది. బుధవారం పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు గ్రామంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్, సంగెం మండలంలోని వంజరపల్లి గ్రామంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, వరంగల్‌లోని 29వ డివిజన్‌లో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్, నగర మేయర్ గుండు సుధారాణి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గురువారం రాయపర్తి మండల కేంద్రంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేయనున్నారు. ఈ నెల 14వ తేదీలోగా జిల్లాలో మహిళలకు బతుకమ్మ చీరెల పంపిణీ పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తున్నది. ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చీరెలను, రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లింలకు దుస్తులు, క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులకు గిఫ్ట్ ప్యాక్‌లను అందజేస్తున్నది. ఈ క్రమంలో త్వరలో జరిగే బతుకమ్మ పండుగ కోసం మహిళలకు కానుకల పంపిణీ చేపట్టింది. పద్దెనిమిదేళ్లకుపైగా వయసు గల మహిళలకు బతుకమ్మ కానుకలను అందజేయాలని ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది. ఈ మేరకు ఆకర్షణీయమైన రీతిలో 6, 9 మీటర్ల చీరెలను రూపొందించింది. పలు రంగులు, డిజైన్లతో కూడిన బతుకమ్మ చీరెలను తెలంగాణ ఆడబిడ్డలకు పంపిణీ చేయడానికి కొద్దిరోజుల నుంచి అందుబాటులోకి తెస్తున్నది. జిల్లాలో 3,43,827 బతుకమ్మ చీరెలను మహిళలకు పంపిణీ చేయాలని నిర్ణయించింది. వీటిలో మండలం వారీగా చెన్నారావుపేట 16,262, దుగ్గొండి 18,099, గీసుగొండ 22,876, ఖానాపురం 13,295, నల్లబెల్లి 15,060, నర్సంపేట 28,554, నెక్కొండ 21,103, పర్వతగిరి 19,038, రాయపర్తి 22,075, సంగెం 18,767, వర్ధన్నపేట 19,164, ఖిలావరంగల్ 62,757, వరంగల్ 66,777 చీరెలను కేటాయించినట్లు బతుకమ్మ చీరెల జిల్లా ఇన్‌చార్జి దయాకర్ వెల్లడించారు. కొద్దిరోజుల నుంచి బుధవారం వరకు వేర్వేరుగా 2.60లక్షల చీరెలు జిల్లాకు వచ్చినట్లు ఆయన తెలిపారు. వరంగల్ ఎనుమాముల, నర్సంపేటలోని వ్యవసాయ మార్కెట్ గోదాముల్లో భద్రపరిచిన వీటిని మంగళవారం నుంచి గ్రామాలు, మున్సిపాలిటీలకు చేరుస్తున్నట్లు చెప్పారు. రేషన్ షాపుల ద్వారా ఈ బతుకమ్మ చీరెలను మహిళలకు పంపిణీ చేయడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో మహిళలందరికీ బతుకమ్మ చీరెలను అందజేసేందుకు ప్రణాళిక రూపొందించారు. ఇప్పటికే ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాలో వర్ధన్నపేట, పరకాల నియోజకవర్గాల పరిధిలో బతుకమ్మ చీరెల పంపిణీ మొదలైంది. వంజరపల్లి గ్రామంలో జరిగిన చీరెల పంపిణీ కార్యక్రమంలో డీఆర్డీవో ఎం సంపత్‌రావుతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. గురువారం నర్సంపేట నియోజకవర్గంలో మహిళలకు బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమం షురూ కానుంది. రాయపర్తి మండల కేంద్రంలో గురువారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగానే ఈ మండలంలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మ చీరెల పంపిణీకి అధికారులు సన్నాహాలు చేశారు. వారం పదిరోజుల్లోగా జిల్లాలో బతుకమ్మ చీరెల పంపిణీని పూర్తి చేసే దిశగా అధికారులు ముందుకు వెళ్తున్నారు.

## 9నుంచి డిగ్రీ సప్లిమెంటరీ పరీక్షలు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 4 : కాకతీయ విశ్వవిద్యాలయ బీఏ, బీకాం, బీఎస్సీ విద్యార్థుల డిగ్రీ వార్షిక పరీక్షలు (సప్లిమెంటరీ) అక్టోబర్ 9నుంచి ప్రారంభమై నవంబర్ 14కు ముగుస్తాయని పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ పీ మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఎం తిరుమల దేవి తెలిపారు. వీరికి సంబంధించిన సప్లిమెంటరీ ప్రయోగ పరీక్షలు నవంబర్ 15వ తేదీ నుంచి నవంబర్ 21వరకు, సప్లిమెంటరీ అంతర్గత పరీక్షలు నవంబర్ 22, 23 తేదీల్లో జరుగుతాయని, మొత్తం విశ్వవిద్యాలయ పరిధిలో 14పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగుతాయని, వీటిలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 4, ఉమ్మడి వరంగల్ జిల్లాలో 6, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 4 ఉంటాయని తెలిపారు. వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ www.kakatiya.ac.in, www.kuexams.org లో చూడవచ్చని వారు తెలిపారు.